Digital, tmedia.net.in
టీ-మీడియా
నిజం మా లక్ష్యం... ప్రజలే మా శక్తి...
TMEDIA
11వ వార్షికోత్సవం 2016 - 2026
మీ ఆదరణ... మా ప్రేరణ... ధన్యవాదాలు!
tmedia.net.in
సామాజికం.. ప్రజల పక్షం...
సంపుటి : 8
సంచిక :336
పేజీలు : 5
GSTIN: 36FDKPS1308P1ZX | Analytics ID: UA-194163459
Domain ID : DC7812B9B3101414BB98847D724E48B3A-IN
సోమవారం 28/09/2026 టీమీడియా మెయిన్ ఎడిషన్ ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

# బ్యాంకు ఉద్యోగ లదేశవ్యాప్త సమ్మె వాయిదా



**టీమీడియా, సెప్టెంబర్ 27, ఢిల్లీ బ్యూరో :**
సోమవారం (సెప్టెంబర్ 28) నుండి మూడు రోజుల పాటు జరగాల్సిన దేశవ్యాప్త బ్యాంకుల సమ్మె తాత్కాలికంగా వాయిదా పడింది. ఆదివారం రాత్రి ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్ , యునైటెడ్ ఫోరమ్ ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ ప్రతినిధుల మధ్య జరిగిన కీలక చర్చలు సఫలం కావడంతో ఉద్యోగ సంఘాలు సమ్మెను విరమించుకుంటున్నట్లు ప్రకటించాయి. వారానికి 5 రోజుల పనిదినాల డిమాండ్‌పై చర్చించేందుకు ఇరు వర్గాలతో ఒక హైలెవల్ కమిటీని ఏర్పాటు చేసేందుకు అంగీకారం కుదిరింది. సమ్మె వాయిదా పడటంతో సోమవారం నుండి దేశవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ బ్యాంకులు యథావిధిగా పనిచేస్తాయని, బ్యాంకింగ్ సేవలు కస్టమర్లకు సాధారణంలాగే అందుబాటులో ఉంటాయని యూనియన్ ప్రతినిధులు స్పష్టం చేశారు.




**టీమీడియా, సెప్టెంబర్ 27, ఢిల్లీ బ్యూరో :**
అమెరికాలో ఉద్యోగాలు చేస్తున్న విదేశీయులకు కీలకమైన హెచ్–1బీ వీసా విధానంలో రానున్న రోజుల్లో భారీ మార్పులు చోటుచేసుకునే అవకాశం కనిపిస్తోంది. ఇప్పటికే ఆ వీసాలపై ట్రంప్ ప్రభుత్వం కఠిన చర్యలు మొదలుపెట్టింది. విదేశీ కార్మికుల నియామకాల్లో మోసం, నిబంధనల ఉల్లంఘన, ఉద్యోగుల దోపిడీ వంటి అంశాలపై దర్యాప్తు వేగం పెంచింది. ఈ నేపథ్యంలో మరో 365 రోజుల్లో విదేశీ కార్మికుల వీసా కార్యక్రమం ఇప్పుడున్న విధంగా ఉండకపోవచ్చని అమెరికా కార్మికశాఖ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆంటోనీ డీఎస్పోసిటో వ్యాఖ్యానించారు. అమెరికా యూట్యూబర్ బెన్నీ జాన్సన్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో డీఎస్పోసిటో ఈ వ్యాఖ్యలు చేశారు. విదేశీ కార్మికుల వీసా వ్యవస్థలో జరుగుతున్న అక్రమాలపై ప్రభుత్వం ఆధారాలు సేకరిస్తోందని తెలిపారు. ఇది కేవలం పత్రాల పరిశీలనకు సంబంధించిన విషయం కాదని, వాస్తవంగా జరుగుతున్న వ్యవహారాలపై దర్యాప్తు



చేస్తున్నామని చెప్పారు. ప్రజలకు ఈ వ్యవస్థలో ఏం జరుగుతోందో స్పష్టంగా తెలియజేసేలా ఆధారాలను సిద్ధం చేస్తున్నట్లు వెల్లడించారు.

**365 రోజుల్లో మార్పులు?**

ఇప్పటి నుంచి 365 రోజుల్లో విదేశీ కార్మికుల వీసా కార్యక్రమం పూర్తిగా భిన్నంగా కనిపించవచ్చని డీఎస్పోసిటో పేర్కొన్నారు. అయితే హెచ్–1బీ కార్యక్రమాన్ని (మిగతా2లో)

# సీఎం ఇంటిని కూల్చివేసిన అధికారులు



## ⏭ స్వయంగా ముందుకు వచ్చిన ముఖ్యమంత్రి

**టీమీడియా, సెప్టెంబర్ 27, ఉజ్జయిన్ :**
మధ్యప్రదేశ్‌లో 2028లో జరిగే సింహస్థ మహాకుంభమేళాకు సంబంధించి పనులు ప్రారంభమయ్యాయి. ఈ క్రమంలో ఉజ్జయిన్‌లో రోడ్డు విస్తరణ ప్రాజెక్టులో భాగంగా 272 కట్టడాలను కూల్చివేయాలని అధికారులు నిర్ణయించారు. ఇందులో ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ పూర్వీకుల ఇల్లు కూడా ఉంది. అయితే, సీఎం మోహన్? యాదవే స్వయంగా గునపం చేతపట్టి మొదటి దెబ్బ కొట్టి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆదివారం మీడియాతో మాట్లాడిన సీఎం మోహన్?, తన చిన్ననాటి ఇంటిని (మిగతా 2లో)

# అన్నీ ఇచ్చినా 'ఆబ్సెంట్' జాబితాలోకి



## ⏭ కొత్తగా అప్లై చేసుకోవాలంటూ ఉచిత సలహాలు

**టీమీడియా, సెప్టెంబర్ 27,హైదరాబాద్ బ్యూరో :**

హైదరాబాద్‌లోని ఉప్పుగూడకు చెందిన ఓ కుటుంబంలో నలుగురు ఓటర్లు ఉన్నారు. వారు ప్రత్యేక సమగ్ర సవరణ (సర్)లో భాగంగా బీఎల్?వోకు ఎన్యూమరేషన్ పత్రాలను నింపి ఇచ్చారు. బీఎల్‌వోలు ఆ ఎన్యూమరేషన్ పత్రాలను యాప్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. అయితే వారి పేర్లను ముసాయిదా ఓటర్ల జాబితాలో ప్రచురించాలి.
ఆపై అనామలీస్, 2002–సర్ మ్యాపింగ్‌లో తేడాలుంటే వారికి నోటీసులు ఇవ్వాలి. లేదంటే ఆ ఎన్యూమరేషన్ పత్రాలు సరిగ్గా ఉన్నట్లు లెక్క. అయితే, చిరునామా దొరకలేదన్న కారణంతో ఈ నలుగురి పేర్లను ఏఎస్‌డీడీ (ఆబ్సెంట్, షిఫ్టెడ్, డెత్, డూప్లికేట్) జాబితాలో (మిగతా 2లో)

# మాటల్లో చెప్పలేని దుఃఖాన్ని మోస్తున్నాం



## ⏭ కరూర్ తొక్కిసలాట బాధితులకు విజయ్ నివాళి

**టీమీడియా, సెప్టెంబర్ 27, కరూర్ :**
తమిళనాడులోని కరూర్? తొక్కిసలాటలో మరణించిన వారికి తమిళనాడు సి. జోసెఫ్ విజయ్ నివాళులు అర్పించారు. 2025 సెప్టెంబర్? 27న కరూర్? జిల్లాలో విజయ్? ప్రసంగించిన ర్యాలీ సందర్భంగా జరిగన ఘోర తొక్కిసలాట, తమిళనాడు ఇటీవల చరిత్రలో ఒక రాజకీయ సభలో జరిగిన అత్యంత ఘోరమైన భద్రతా విపత్తుల్లో ఒకటిగా నిలిచింది. ఆ విషాద ఘటన జరిగి ఒక సంవత్సరం పూర్తి కావడంతో విజయ్? ఎక్స్?లో ఓ పోస్ట్? చేశారు.

**ప్రభుత్వ ఉద్యోగాలపై సుప్రీంకోర్టు స్టే**

మరోవైపు, కరూర్ తొక్కిసలాటలో మరణించిన వారి కుటుంబాలకు ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించాలన్న తమిళనాడు ప్రభుత్వ నిర్ణయానికి సంబంధించిన కేసులో సుప్రీంకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. ఆగస్టు నెల ప్రారంభంలో మద్రాస్ హైకోర్టు ఇచ్చిన తీర్పుపై సుప్రీంకోర్టు స్టే విధించింది. హైకోర్టు తీర్పును సవాలు చేస్తూ తమిళనాడు ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై కూడా సుప్రీంకోర్టు నోటీసు జారీ చేసింది. జస్టిస్ జెబీ పర్దివాలా, జస్టిస్ కె. వినోద్ చంద్రన్‌లతో కూడిన ధర్మాసనం ఆ అంశాన్ని పరిశీలించింది.

**ఉపాధి కల్పించకుండా ఎందుకు?**

తొక్కిసలాట ఒక దురదృష్టకర ఘటన అని, ఇందులో పలువురు ప్రాణాలు (మిగతా 2లో)

# రెండు నగరాల్లో విచక్షణారహిత కాల్పులు

## ⏭ 27 మంది మృతి

**టీమీడియా, సెప్టెంబర్ 27, ఢిల్లీ బ్యూరో :**
దక్షిణాఫ్రికాలో తుపాకుల మోత మోగింది. కొద్ది గంటల వ్యవధిలో రెండు వేర్వేరు ప్రాంతాల్లో జరిగిన సామూహిక కాల్పుల్లో 27 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 26 మంది గాయపడ్డారు. జొహన్నెస్‌బర్గ్, కేప్‌టౌన్ నగరాల సమీపంలోని టౌన్‌షిప్‌లలో ఈ ఘటనలు చోటుచేసుకున్నాయి. ఐదు రోజుల క్రితమే డర్బన్ సమీపంలో జరిగిన మరో కాల్పుల్లో 11 మంది మృతి చెందారు. దీంతో వరుస కాల్పులు దక్షిణాఫ్రికాలో ఆందోళన కలిగిస్తున్నాయి.

**బార్‌లోకి వెళ్లి కాల్పులు**

జొహన్నెస్‌బర్గ్‌కు నైరుతి (మిగతా 3లో)




**ఇకపై రీఛార్జ్ సైకిల్ 30 రోజులు**

⏭ డేటా లేకుండా కాల్స్‌కు ప్రత్యేక ప్లాన్లు (మిగతా 2లో)



# ఇకపై రీఛార్జ్ సైకిల్ 30 రోజులు

## ● డేటా లేకుండా కాల్స్?కు ప్రత్యేక ప్లాన్లు

**టీమీడియా, సెప్టెంబర్ 27, ఢిల్లీ బ్యూరో :**
ప్రీపెయిడ్ మొబైల్ వినియోగదారులకు కేంద్ర ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది. ఇప్పటివరకు 28 రోజుల చొప్పున ఉండే రీఛార్జ్ సైకిల్‌తో ఏడాదికి 13 సార్లు రీఛార్జ్ చేయాల్సి వచ్చేది. ఇకపై 30 రోజుల వ్యాలిడిటీతో రీఛార్జ్ ప్లాన్లు అందుబాటులోకి రానున్నాయి. దీంతో ఏడాదికి 12 సార్లు రీఛార్జ్ చేస్తే సరిపోనుంది. ఈ నిర్ణయంపై బీజేపీ రాజ్యసభ ఎంపీ రాఘవ్ చడాధ హర్షం వ్యక్తం చేశారు.




టెలికాం వినియోగదారుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా (ట్రాయ్) కొత్త నిబంధనలను తీసుకొచ్చింది. టెలికాం వినియోగదారుల రక్షణ (పదమూడవ సవరణ) నిబంధనలు, 2026 పేరుతో ఈ మార్పులను సెప్టెంబర్ 22న విడుదల చేసింది. దీని ప్రకారం టెలికాం సంస్థలు వినియోగదారులకు మరిన్ని రీఛార్జ్ ఆప్షన్లు అందించాల్సి ఉంటుంది.

28 రోజుల సైకిల్‌కు చెక్

చాలా కాలంగా ప్రీపెయిడ్ మొబైల్ వినియోగదారులకు 28 రోజుల వ్యాలిడిటీతో రీఛార్జ్ ప్లాన్లు అందుబాటులో ఉన్నాయి. వీటిని నెలవారీ ప్లాన్లుగా పరిగణించినా ఒక నెలలో సాధారణంగా 30 లేదా 31 రోజులు ఉంటాయి. దీంతో ఏడాదిలో 12 నెలలకు బదులుగా 13 సార్లు రీఛార్జ్ చేయాల్సిన పరిస్థితి ఏర్పడేది. ఈ అంశాన్ని రాఘవ్ చడాధ మార్చి 11న పార్లమెంట్‌లో ప్రస్తావించారు. 12 నెలలు ఉన్న ఏడాదిలో 13 రీఛార్జ్‌లు ఎందుకు చేయాల్సి వస్తోందని ఆయన ప్రశ్నించారు. వినియోగదారులకు 30 రోజుల వ్యాలిడిటీతో కూడిన నెలవారీ రీఛార్జ్ ప్లాన్లు అందించాలని కోరారు. తాజాగా ట్రాయ్ తీసుకొచ్చిన నిబంధనల్లో 30 రోజుల వ్యాలిడిటీకి సంబంధించిన ఆప్షన్ కూడా ఉంది. దీంతో ప్రతి నెలా ఒకే తేదీన రీఛార్జ్ చేసుకునే అవకాశం కలుగుతుంది. ఒక నెలలో ఆ తేదీ లేకపోతే ఆ నెల చివరి రోజున రెన్యువల్ జరిగేలా నిబంధనలు రూపొందించారు.

డేటా అవసరం లేనివారికి ప్రత్యేక ప్లాన్లు

కొత్త నిబంధనల్లో మరో కీలక అంశం వాయిస్, ఎస్ఎంఎస్–ఓన్లీ స్పెషల్ టారిఫ్ వోచర్లు (ూుఎం). ప్రస్తుతం టెలికాం సంస్థలు అందించే చాలా రీఛార్జ్ ప్లాన్లలో వాయిస్, ఎస్ఎంఎస్‌తో పాటు డేటా కూడా ఉంటుంది. అయితే ప్రతి వినియోగదారుడికి డేటా అవసరం ఉండదు. ముఖ్యంగా ఫోన్‌లో ఇంటర్నెట్ ఎక్కువగా ఉపయోగించని వారు కేవలం కాల్స్, ఎస్ఎంఎస్ కోసం రీఛార్జ్ చేసుకోవాల్సి ఉంటుంది. అలాంటి వారికి డేటా లేకుండా వాయిస్, ఎస్ఎంఎస్ మాత్రమే ఉండే ప్రత్యేక ప్లాన్లు అందుబాటులోకి తీసుకురావాలని ట్రాయ్ నిర్ణయించింది. 30 రోజులు లేదా అంతకంటే తక్కువ వ్యాలిడిటీ ఉన్న వాయిస్, ఎస్ఎంఎస్, డేటా ఎస్టీవీలకు అనుగుణంగా వాయిస్, ఎస్ఎంఎస్–ఓన్లీ ఎస్టీవీలను కూడా టెలికాం ఆపరేటర్లు అందించాల్సి ఉంటుంది.

తక్కువ బడ్జెట్ వినియోగదారులకు ఉపయోగం

ట్రాయ్ ప్రకారం, డేటా అవసరం లేని, తక్కువ బడ్జెట్‌లో మొబైల్ సేవలను ఉపయోగించుకునే వినియోగదారులకు ఈ మార్పులు ఉపయోగపడతాయి. ఇప్పటివరకు వాయిస్, ఎస్ఎంఎస్–ఓన్లీ ప్లాన్లు మార్కెట్‌లో పరిమితంగా ఉండటంతో వినియోగదారులకు పెద్దగా ఆప్షన్లు లేకుండా పోయాయి. అందుబాటులో ఉన్న కొన్ని ప్లాన్లు ఎక్కువ వ్యాలిడిటీతో ఉండటంతో తక్కువ కాలానికి, తక్కువ ఖర్చుతో రీఛార్జ్ చేసుకోవాలనుకునే వారికి ఇబ్బందులు ఎదురయ్యేవి. కొత్త నిబంధనలతో వివిధ వ్యాలిడిటీ కాలాలకు అనుగుణంగా వాయిస్, ఎస్ఎంఎస్–ఓన్లీ ప్లాన్లు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది.

'కన్‌స్ట్రక్టివ్ పాలిటిక్స్‌కు ఉదాహరణ'

ట్రాయ్ నిర్ణయంపై రాఘవ్ చడాధ స్పందిస్తూ, ఇది కన్‌స్ట్రక్టివ్ పాలిటిక్స్?కు మంచి ఉదాహరణ అని అన్నారు. ప్రజలు తనతో పంచుకున్న ప్రీపెయిడ్ రీఛార్జ్ సమస్యలను మార్చి 11న పార్లమెంట్‌లో ప్రస్తావించానని చెప్పారు. 12 నెలలు ఉన్న ఏడాదిలో 13 రీఛార్జ్‌లు చేయాల్సి రావడం, 28 రోజుల సైకిల్ స్థానంలో 30 రోజుల ప్లాన్లు తీసుకురావాల్సిన అవసరం ఉందని అప్పట్లో చెప్పినట్లు గుర్తుచేశారు. అలాగే డేటా ఉపయోగించని వినియోగదారుల కోసం వాయిస్–ఓన్లీ ప్లాన్లు ఉండాలని కోరినట్లు తెలిపారు. తాజా నిర్ణయంతో ప్రభుత్వం వినియోగదారుల సమస్యలను పరిష్కరించిందని చడాధ పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం, ట్రాయ్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. నిజమైన ప్రజా సమస్యలను కలిసి పరిష్కరించుకునే విధంగా ఇలాంటి చర్యలు కొనసాగాలని ఆకాంక్షించారు.

# మాటల్లో చెప్పలేని దుఃఖాన్ని మోస్తున్నాం

(మొదటి పేజీ తరువాయి)
కోల్పోయారని ధర్మాసనం పేర్కొంది. ఈ ఘటనతో ప్రభావితమైన కుటుంబాలకు సహాయంగా ఉపాధి కల్పించకుండా ప్రభుత్వాన్ని ఎందుకు నిరోధించాలని ప్రశ్నించింది. మరణించిన వ్యక్తి కుటుంబానికి ఏకైక సంపాదనాపరుడిగా ఉన్న సందర్భంలో, బాధిత కుటుంబంలోని ఒకరికి ప్రభుత్వం ఉపాధి కల్పించకుండా ఎందుకు నిరోధించాలని ధర్మాసనం ప్రశ్నించింది. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం సహాయం అందించే అంశాన్ని కూడా ధర్మాసనం ప్రస్తావించింది.

హైకోర్టు ఏం చెప్పిందంటే?

మద్రాస్ హైకోర్టు మదురై బెంచ్ జులై 27న బాధిత కుటుంబాలకు ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించేందుకు సంబంధించిన ప్రభుత్వ ఉత్తర్వులను రద్దు చేసింది. ప్రభుత్వ శాఖల్లో ఇప్పటికే పెద్ద సంఖ్యలో ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న వారు ఉన్నారని హైకోర్టు పేర్కొంది. రాజ్యాంగంలోని ఆర్టికల్స్ 14, 16 కింద ఉన్న హామీలకు ఈ నిర్ణయం విరుద్ధంగా ఉంటుందని హైకోర్టు అభిప్రాయపడింది. కరూర్ బాధితుల కుటుంబాల కోసం ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగాల్లో ప్రత్యేక విభాగాన్ని సృష్టించగలదా అనే అంశాన్ని కూడా పరిశీలించింది. ప్రభుత్వం తీసుకునే విధాన నిర్ణయాలతో పాటు కార్యనిర్వాహక అధికారాలు కూడా రాజ్యాంగ పరిమితులకు లోబడి ఉండాలని హైకోర్టు పేర్కొంది. ఈ తీర్పును సవాలు చేస్తూ తమిళనాడు ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది.

బంగారు ఉంగరాల పథకాని శ్రీకారం

ఇదిలా ఉండగా, ప్రభుత్వ ఆసుపత్రుల్లో జన్మించే శిశువులకు ఒక గ్రాము బంగారు ఉంగరాన్ని అందించే పథకానికి సీఎం విజయ్ సోమవారం శ్రీకారం చుట్టనున్నారు. మదురైలోని రాజాజీ ప్రభుత్వ ఆసుపత్రిలో ఈ పథకాన్ని లాంఛనంగా ప్రారంభించనున్నారు. ఆసుపత్రి ఆడిటోరియంలో 25 మంది నవజాత శిశువులకు విజయ్ బంగారు ఉంగరాలను అందజేస్తారు. ఈ పథకం కింద ప్రయోజనం పొందాలంటే బాలింతలు తమిళనాడు శాశ్వత నివాసులై ఉండాలని అధికారులు తెలిపారు. అలాగే గర్భధారణ, శిశు పర్యవేక్షణ వ్యవస్థలో నమోదు అయి ఉండటంతో పాటు =జు ఐడీ కూడా కలిగి ఉండాలని చెప్పారు. తల్లి ఆసుపత్రి నుంచి డిశ్చార్జి అయ్యే సమయంలో ప్రత్యేక సీరియల్ నంబర్ కలిగిన ట్యాంపర్ ప్రూఫ్ ప్యాకింగ్‌లో ఉంగరాన్ని అందజేస్తామని అధికారులు వివరించారు. ఈ పథకం కోసం తమిళనాడు ప్రభుత్వం రూ.755 కోట్లు కేటాయించింది. తొలి విడతలో 1.28 లక్షల బంగారు ఉంగరాలను సిద్ధం చేసింది. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవించే తల్లులు, శిశువులకు ఈ పథకం ద్వారా ప్రయోజనం కల్పించనున్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో జన్మించే శిశువులకు బంగారు ఉంగరాలను అందించే ఈ పథకం ద్వారా ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజల్లో నమ్మకం మరింత పెరుగుతుందని తమిళనాడు ప్రభుత్వం భావిస్తోంది.

# మేడారం మినీ జాతర తేదీలు వచ్చేశాయి

**టీ మీడియా ,సెప్టెంబర్ 27, ములుగు :**
మేడారం మినీ జాతర 2027 తేదీలు ఖరారయ్యాయి. తెలంగాణ కుంభమేళాగా పిలిచే మేడారంలో ఫిబ్రవరి 17 నుంచి 20 వరకు ఈ జాతర జరగనుంది. ములుగు జిల్లా మేడారంలో సమ్మక్క సారలమ్మ మహాజాతరను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు పూజారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఆదివాసీ గిరిజన సంప్రదాయం ప్రకారం ఈ వేడుకను నాలుగు రోజుల పాటు కొనసాగిస్తారు.

గిరిజన సంప్రదాయ పూజలు

మేడారం మినీ జాతర 2027 ఫిబ్రవరి 17 బుధవారం ప్రారంభమవుతుంది. ఫిబ్రవరి 20 శనివారం వరకు భక్తులకు అమ్మవార్ల దర్శనం లభిస్తుంది. గిరిజన పూజారులు సంప్రదాయ పూజలతో ఈ ఉత్సవాలను నిర్వహిస్తారు. ప్రతి రెండేళ్లకు ఒకసారి వచ్చే ఈ జాతర కోసం రాష్ట్ర నలుమూలల నుంచి లక్షలాది మంది భక్తులు తరలివస్తారు.

భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు



సమ్మక్క సారలమ్మలను దర్శించుకునేందుకు వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నారు. రద్దీకి తగినట్లుగా క్యూ లైన్లు, తాగునీరు ఏర్పాట్లు జరుగుతున్నాయి. మేడారం మినీ జాతర 2027 విజయవంతం చేయడానికి అధికారులు ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేశారు. భక్తులు సులభంగా అమ్మవార్లను దర్శించుకోవడానికి తగిన చర్యలు తీసుకుంటున్నారు.

## అమ్మకు అక్షరమాల ఎస్‌హెచ్‌జీ సభ్యులకు పరీక్షలు

**టిమీడియా, ప్టెంబర్ 27 ,ఓదెల :**
పెద్దపల్లి జిల్లా ఓదెల మండలంలోని గ్రామాల్లో (ఎస్‌హెచ్‌జీ) స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఆదివారం పరీక్షలు నిర్వహించారు. హరిపురం గ్రామంలో జరిగిన అమ్మకు అక్షరమాల నిరక్షరాశులకు నిర్వహించిన పరీక్షలను సర్పంచ్ గారవేణి విజయ–నాగరాజు యాదవ్ పర్యవేక్షించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ నిరక్షరాసులైన స్వయం సహాయక సంఘ సభ్యులకు అక్షరాలు నేర్పించడం చాలా మంచిదని పేర్కొన్నారు. ఇందుకు మహిళలు విద్యపై ఆసక్తి చూపడం అభినందనీయమన్నారు. మహిళల అక్షరాస్యతపై తమ వంతు సహాయ, సహకారాలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, వీవోలు, స్వయం సహాయక సంఘాల (ఎస్‌హెచ్‌జీ) సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# సీఎం ఇంటిని కూల్చివేసిన అధికారులు

(మొదటి పేజీ తరువాయి)
కూల్చడం వ్యక్తిగతంగా భావోద్వేగానికి గురిచేసిందని, కానీ సమాజ హితం కోసం ఈ త్యాగం అవసరమని ఆయన పేర్కొన్నారు.

పూర్వీకుల ఇంటి లోపలికి వెళ్లి

వాస్తవానికి ఉజ్జయిని అంతటా సుమారు 500 మీటర్ల రహదారిని వెడల్పు చేస్తున్నారు. ఇందులో ముఖ్యమంత్రి పూర్వీకులు ఇల్లు ఉంది. అబ్దల్?పురా ప్రాంతంలో 108వ నంబరులో, ఖజుర్?వాలీ మసీదు, గణేశ్? చౌక్? మధ్య 730 మీటర్ల పొడవుతో ఉంది. ఆదివారం అక్కడికి చేరుకున్న ముఖ్యమంత్రి, పూర్వీకుల ఇంటిలోపలికి వెళ్లి పాత ఫొటోలను చూశారు. చిన్ననాటి సంఘటనలను గుర్తు చేసుకున్నారు. ఈ ఇంటితో పాటు మొత్తం 272 భవనాలు ఖజుర్?వాలి మసీదు నుంచి గణేశ్? చౌక్? వరకు విస్తరించి ఉన్నాయి. అయితే, భవనాల కూల్చివేతకు సంబంధించిన పనులు ముమ్మరంగా జరుగుతన్నాయని స్థానికి మున్సిపల్ కమిషనర్? అభిలాష్? మిశ్రా పేర్కొన్నారు.

ప్రతి 12 సంవత్సరాలకు ఒకసారి జరిగే మహాకుంభమేళ

ఇదిలా ఉండగా, సింహస్థ కుంభమేళకు ఉజ్జయిని నగరం భారీ మార్పులకు సిద్ధమైంది. రోడ్ల విస్తరణ, ఘాట్?ల పునరుద్ధరణ, పరిశు భ్రతతో సహా నగరం అంతటా అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. ప్రతి 12 సంవత్సరాలకు ఒకసారి జరిగే అతిపెద్ద ఆధ్యాత్మిక సమ్మేళణాల్లో ఒకటైన ఈ మహా కుంభమేళ కార్యక్రమం గురించి ఉజ్జయిన్ మున్సిపల్ కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ కళావతి యాదవ్ వివరించారు. ఈ కుంభమేళాలో భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.

# హెచ్–1బీ వీసా విధానంలో భారీ మార్పులు

(మొదటి పేజీ తరువాయి)
పూర్తిగా రద్దు చేస్తామని ఆయన ప్రకటించలేదు. దర్యాప్తులు, కంపెనీలపై చర్యలు, విధానపరమైన మార్పులు రానున్న రోజుల్లో మరింత పెరిగే అవకాశం ఉందనే సంకేతాలు మాత్రం ఇచ్చారు. హెచ్–1బీ వీసా వ్యవస్థలో మోసాలకు పాల్పడుతున్నారని అనుమానిస్తున్న సంస్థలు, విధానాలపై చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. అవసరమైన ఆధారాలను సేకరించి తదుపరి చర్యలకు వెళ్లేలా దర్యాప్తు కొనసాగుతోందని డీఎస్పోసిటో తెలిపారు.

డజన్ల కొద్దీ సమన్లు– సెర్చ్ వారెంట్లు

అమెరికా కార్మికశాఖలోని ఆఫీస్ ఆఫ్ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఇప్పటికే దేశవ్యాప్తంగా దర్యాప్తు చేపట్టింది. విదేశీ కార్మికుల వీసా కార్యక్రమాల్లో మోసం, ఉద్యోగుల దోపిడీ, మానవ అక్రమ రవాణా వంటి ఆరోపణలను పరిశీలిస్తోంది. ఈ దర్యాప్తులో భాగంగా డజన్ల కొద్దీ సమన్లు జారీ చేసినట్లు కార్మికశాఖ గతంలో వెల్లడించింది. కొన్ని చోట్ల సెర్చ్ వారెంట్లతో తనిఖీలు కూడా చేపట్టింది. దర్యాప్తు పూర్తయ్యే వరకు కొన్ని కంపెనీలకు సంబంధించిన వీసా దరఖాస్తులపై కూడా చర్యలు తీసుకుంది. కాగ్నిజెంట్, క్లౌడ్‌ఎరా వంటి కంపెనీలకు సంబంధించిన వీసా దరఖాస్తులను క్రిమినల్ దర్యాప్తు పెండింగ్‌లో ఉన్న నేపథ్యంలో సస్పెండ్ చేసినట్లు కార్మికశాఖ తెలిపింది. విదేశీ కార్మికుల వీసా కార్యక్రమాన్ని దుర్వినియోగం చేస్తున్నట్లు అనుమానం ఉన్న సంస్థలపై దర్యాప్తు కొనసాగుతుందని డీఎస్పోసిటో స్పష్టం చేశారు.

అమెరికా ఉద్యోగులపై దృష్టి

అమెరికా ప్రభుత్వం తీసుకుంటున్న తాజా చర్యల్లో స్థానిక ఉద్యోగాలకు కూడా ప్రాధాన్యం కనిపిస్తోంది. అమెరికా టెక్ నిపుణుల ఉద్యోగాలను విదేశీ కార్మికుల నియామకాల ప్రభావం నుంచి రక్షించే లక్ష్యంతో కార్మికశాఖ గత ఏడాది 'ప్రాజెక్ట్ ఫైర్‌వాల్'ను ప్రారంభించింది. హెచ్–1బీ దరఖాస్తులను పరిశీలించే సమయంలో సంబంధిత సంస్థ అమెరికా ఉద్యోగులను తొలగించిందా అనే అంశాన్ని కూడా పరిగణనలోకి తీసుకోవాలని సెప్టెంబర్ 18న జారీ చేసిన ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌లో సూచించారు. గతంలో సమర్పించిన లేబర్ కండిషన్ అప్లికేషన్లను కూడా మరోసారి పరిశీలించాలని కార్మికశాఖకు ఆదేశాలు వెళ్లాయి.

భారతీయులపై ప్రభావం ఎలా ఉంటుంది?

హెచ్–1బీ వీసాల ద్వారా అమెరికాలో పనిచేస్తున్న వారిలో భారతీయుల సంఖ్య గణనీయంగా ఉంటుంది. అందుకే ఈ మార్పులు భారతీయ టెక్ ఉద్యోగులు, అమెరికాలో ఉద్యోగాలు కోరుకునే నిపుణులు, అలాగే భారతీయ ఐటీ కంపెనీలపై ప్రభావం చూపే అవకాశం ఉంది. ముఖ్యంగా వీసా దరఖాస్తుల పరిశీలన కఠినంగా మారడం, సంస్థలపై తనిఖీలు పెరగడం వంటి పరిణామాలు ఉద్యోగ నియామక ప్రక్రియపై ప్రభావం చూపవచ్చు. ఇప్పటికే ట్రంప్ ప్రభుత్వం కొన్ని హెచ్–1బీ ఉద్యోగుల అమెరికా ప్రవేశంపై ఆంక్షలను 2027 సెప్టెంబర్ 21 వరకు పొడిగించింది.

అమెరికా వెలుపల ఉన్న కొందరు ఉద్యోగులకు సంబంధించిన కేటగిరీలలో కొత్త నిబంధనలు అమల్లో ఉన్నాయి. వర్తించే కొన్ని పిటిషన్లకు లక్ష డాలర్ల చెల్లింపు నిబంధనను కూడా ప్రభుత్వం తీసుకొచ్చింది. అయితే వీటికి కొన్ని మినహాయింపులు ఉన్నాయి. అమెరికా ప్రభుత్వం వెల్లడించిన గణాంకాల ప్రకారం, గతంలో తీసుకొచ్చిన ఆంక్షల తర్వాత పెద్ద ఐటీ ఔట్‌సోర్సింగ్ సంస్థల నుంచి వచ్చిన హెచ్–1బీ రిజిస్ట్రేషన్లు 92 శాతం తగ్గాయి. ఈ సంఖ్యలు మాత్రం అమెరికా ప్రభుత్వం వెల్లడించినవేనని గమనించాలి.

# అన్నీ ఇచ్చినా 'ఆబ్సెంట్' జాబితాలోకి

(మొదటి పేజీ తరువాయి)
చేర్చారు. ఈ తరహాలోనే ఈ పోలింగ్ బూత్ పరిధిలో 598 మంది ఓటర్లకు ఇదే పరిస్థితి ఎదురైంది.

సమస్య ఏమిటని ప్రశ్నిస్తే

ఈ సమస్యలు ఎదుర్కొంటున్న వారిని మళ్లీ ఫారం–6 ద్వారా కొత్తగా ఓటు కోసం దరఖాస్తు చేసుకోవాలని బీఎల్‌వోలు సూచిస్తున్నారు. తెలంగాణలో 'సర్' తప్పిదాల పరంపరలో ఇదొకటి. ఎన్యూమరేషన్? పత్రాలను సమర్పించిన ఓటర్లనూ ఏఎస్?డీడీ జాబితాలో ఉంచి ముసాయిదా జాబితాలో ప్రచురించకపోవడంతో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రాష్ట్రంలో మొత్తం 3,38,26,448 మంది ఓటర్లు ఉన్నారు. వారిలో 2,64,87,213 ఎన్యూమరేషన్? పత్రాలకు డిజిటలైజేషన్? చేశారు.

ఓటర్లు సమర్పించిన పత్రాల్లో అనుమానాలున్న 92.87 లక్షల మంది ఓటర్లకు నోటీసులు అందించారు. అన్?కలెక్టబల్? విభాగం కింద శాశ్వతంగా చిరునామా మారడం, చిరునామాలో లేకపోవడం, మృతి చెందడం, డూప్లికేట్? (ఏఎస్?డీడీ) కింద మరో 73.39 లక్షల మంది ఓటర్లను తొలగించారు.

ఏకపక్షంగా ఓటర్లను తొలగించారని, బీఎల్?వోలు అనేక ప్రాంతాల్లో ఎన్యూమరేషన్? పత్రాలను అందించలేదని రాజకీయ పార్టీలు ఆరోపించాయి. వివిధ ప్రాంతాల్లో ఓటర్లు పత్రాలను పూర్తి చేసి ఇచ్చారు. అయినా బీఎల్?వోలు వాటిని అప్?లోడ్? చేయలేదని విమర్శలొస్తున్నాయి. ఏఎస్‌డీడీ జాబితాపై మరోసారి విచారణ చేపట్టాలని రాజకీయ పార్టీలు చీఫ్ ఎలక్టోరల్ అధికారికి వినతి పత్రాలు సమర్పించాయి. అయితే చివరి తేదీల్లో ఓటర్ల నుంచి వందల సంఖ్యలో ఎన్యూమరేషన్? పత్రాలు వచ్చాయి. దీంతో బీఎల్?వోలు కొన్నింటిని మాత్రమే అప్?లోడ్? చేసి మిగతావాటిని వదిలేశారన్న ఆరోపణలూ ఉన్నాయి. ప్రధానంగా గ్రేటర్? హైదరాబాద్? పరిధిలో ఈ సమస్య నెలకొంది.

నోటీసు జారీ అయిన ప్రతి ఓటరు ఇంటికి బీఎల్?వోలు తప్పనిసరిగా వెళ్లాల్సి ఉంటుంది. ఆపై వారికి నోటీసులను అందించాలని ఎన్నికల అధికారులు పదే పదే చెబుతున్నారు. అయితే ఈ ప్రక్రియ ఎక్కడా సక్రమంగా అమలు కావడం లేదు. అనేక ప్రాంతాల్లో బీఎల్‌వోలు ఇళ్లకు వెళ్లడం లేదు. వీరంతా దగ్గరలోని ఓ కమ్యూనిటీ భవనాల్లో కూర్చొని నోటీసులు తీసుకోవాలంటూ ఓటర్లకు పోన్లు చేస్తున్నారు. దీంతో వీలైన వాళ్లు వెళ్తున్నారు. అవగాహన లేని వారు, దూర ప్రాంతాల్లో ఉంటున్న వారు ఊరుకుంటున్నారు.

రాష్ట్రంలో మొత్తం 92.88 లక్షల మందికి నోటీసులు రూపొందించారు. అయితే ఇంకా దాదాపుగా 10 లక్షల మందికి అవి అందలేదు. మరో 40 లక్షల మందికి ఇచ్చిన నోటీసుల గడువు ముగియడంతో వాటిని రద్దు చేసినట్లు సర్? గణాంకాలు చెబుతున్నాయి.

గ్రేటర్? హైదరాబాద్? పరిధిలో 10 వేల పోలింగ్? స్టేషన్లు ఉన్నాయి. వీటి పరిధిలో మొత్తం 38 లక్షల 94 వేల మంది ఓటర్లకు నోటీసులు జారీ చేశారు. అయితే 7.03 లక్షల మందికి నోటీసులు సిద్ధమయ్యాయి. అయినా వాటిని పంపిణీ చేయడం లేదు. ఈ నేపథ్యంలోనే ఇంకో 18 లక్షల మంది ఓటర్ల నుంచి నోటీసులకు సమాధానం లేదు. ఓటర్లకు నోటీసులు వచ్చినట్లు తెలియకపోవడం, బీఎల్‌వోలు వాటిని నేరుగా అందించకపోవడమే ఈ సమస్యకు ప్రధాన కారణమని చెప్పొచ్చు. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని రాజకీయ పార్టీలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.

# కిలారి సుశీలకు పలువురి నివాళి



- ⏭ సంస్మరణ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే సతీమణి మాలోత్ లలిత
- ⏭ కాంగ్రెస్,బిఆర్ఎస్ నేతల ఘన నివాళి

**టీ మీడియా,సెప్టెంబర్27,సింగరేణి(కారేపల్లి):**

ఖమ్మం జిల్లా సింగరేణి మండలం మాదారం గ్రామ కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు కిలారి అప్పారావు మాతృమూర్తి కిలారి సుశీల ఇటీవల మృతి చెందగా,ఆదివారం మాదారంలో ఆమె సంస్మరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ సతీమణి మాలోత్ లలిత హాజరై సుశీల చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు తోటకూరి రాంబాబు,సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు భూక్య రంజిత్,సర్పంచులు బానోత్ హీరాలాల్,ఈసం మోతీరస్వామి,నునావత్ కిరణ్,పూసం ఎల్లయ్య,జిల్లా నాయకులు గుగులోత్ భీముడు,దారావత్ భీముడు,వాంకుడోత్ గాంధీ,కిలారి లక్ష్మి తదితరులు పాల్గొని సుశీలకు నివాళులర్పించారు.

బిఆర్ఎస్ నేతల నివాళి

సుశీల సంస్మరణ కార్యక్రమానికి బిఆర్ఎస్ నాయకులు హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.మాజీ జడ్పీటీసీలు ఉన్న వీరేందర్,వాంకుడోత్ జగన్,మాజీ వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు,కొత్తతండా సర్పంచ్ దారావత్ మంగీలాల్,నాయకులు ఎస్కే గౌసుద్దీన్,బర్మావత్ కోటి,పాపినేని వెంకటేశ్వర్లు,పేర్ని వెంకటేశ్వర్లు,జాటోత్ వీరు,పిల్లలమర్రి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# సమాచార హక్కుపై అవగాహన అవసరం




- ⏭ పీవీ శ్రీనివాసరావు

**టిమీడియా, ఫ్టెంబర్ 27 ,హనుమకొండ :**

సమాచారా హక్కుపై ప్రజలకు అహగహన ఎంతో అవసరమని సమాచార హక్కు చట్టం కమిషనర్ పీవీ శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం హనుమకొండ ప్రెస్‌క్లబ్‌లో సమాచార హక్కు చట్టంపై అవగాహన సదస్సు గుడిమళ్ల రవికుమార్ సభాధ్యక్షతన జరిగింది. కార్యక్రమాన్ని ముఖ్యఅతిథిగా పాల్గొన్న పీవీ శ్రీనివాసరావు మాట్లాడుతూ.. ప్రతి మనిషికి ఏదో ఒక సమయంలో ఉపయోగపడే ఆయుధం సమాచార హక్కు చట్టం, దీన్ని బలోపేతం చేయాల్సిన అవసరం ఎంతో ఉందని ఆయన వివరించారు. ప్రస్తుత వ్యవస్థలో సమస్సలు ఎవరికీ చెప్పుకోవాలో తెలియని పరిస్థితిలో ప్రజలు ఉన్నారని ఇలాంటి సదస్సుల వలన సమాచార హక్కు చట్టం ఎంతో దోహదపడుతుందని ఆయన అన్నారు.చాలా సందర్భాల్లో అధికారులకు సమస్యలు వినే ఓపిక లేకపోవడం బాధకరమని ఆయన అన్నారు. సభాధ్యక్షులు గుడిమళ్ల రవికుమార్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం ప్రజాస్వామ్యంలో ప్రముఖ పాత్ర పోసిస్తుందని దీనిపై అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ సదస్సులో నేరేళ్ల శోభ, శ్రీనివాస్కుమార్, ప్రొఫెసర్ జ్యోతిరాణి, కొలురు వెంకన్న, పెద్ద ఆంజనేయులు, నిమ్మల శ్రీనివాస్, కూతురు సత్యనారాయణ, ఎం.రమేష్, మండల పరుషరాములు పాల్గొన్నారు.

# సిరిసిల్ల అభివృద్ధిపై శ్వేతపత్రం విడుదల

- ⏭ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**టిమీడియా, ఫ్టెంబర్ 27 హైదరాబాద్ బ్యూరో :**

సిరిసిల్లలో ఈ నెల 30న సీఎం రేవంత్ రెడ్డి భారీ బహిరంగ సభకు కాంగ్రెస్ పార్టీ సన్నాహాలు చేస్తోంది. 30వ తేదీ సాయంత్రం సిరిసిల్ల పట్టణంలో ఈ సభ నిర్వహించనున్న కాంగ్రెస్? పార్టీ, సభకు ముందు దాదాపు 4 కిలోమీటర్ల మేర కొనసాగే భారీ ర్యాలీలో రేవంత్ రెడ్డి స్వయంగా పాల్గొనేలా ప్రణాళిక సిద్ధం చేస్తోంది.

శ్వేతపత్రం విడుదల చేయాలి

రేవంత్ రెడ్డి సిరిసిల్ల పర్యటన నేపథ్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పలు సూటి ప్రశ్నలు వేస్తూ బహిరంగ లేఖ రాశారు. రాష్ట్రంలోని ప్రతి వర్గాన్ని, రంగాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని కేటీఆర్ ఆరోపించారు. హామీల్లో ఒక్కటి కూడా సక్రమంగా అమలు చేయలేదని విమర్శించారు. క్రమబద్ధీకరణ కాకుండా ఉన్న 8 వేల ఎకరాల భూములు, సిరిసిల్ల అభివృద్ధిపై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. 8 వేల ఎకరాల భూమి ఎక్కడుంది? అందులో 2,400 ఎకరాలు ఏ భూమి? ఏ మండలం? ఏ గ్రామం? ఏ సర్వే నంబరు? ఎవరి పేరుపై ఉంది? ఎంత విస్తీర్ణం? అనే పూర్తి వివరాలను ప్రభుత్వం ప్రజల ముందు ఉంచాలన్నారు.

కాంగ్రెస్ హయాంలో నేతన్నలకు ఉపాధి లేకుండా పోయిందని విమర్శించారు. రూ.60 కోట్ల బకాయిలు ఎప్పుడు చెల్లిస్తారని ప్రశ్నించారు. 10 శాతం యార్న్ సబ్సిడీని కాంగ్రెస్ ప్రభుత్వం నిలిపివేసిందని ఆరోపించారు. సిరిసిల్లలోనే యార్న్ డిపో ఏర్పాటు చేసి అవసరమైన మేరకు యార్న్ అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు.

సీఎం రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలి

నేత కార్మికుల బీమాను పునరుద్ధరిస్తారో ముఖ్యమంత్రి ప్రకటించాలని డిమాండ్ చేశారు. అపరెల్ పార్క్‌లో కొత్త పరిశ్రమలు ఏర్పాటు చేయాలని, వీవింగ్ పార్క్‌ను వెంటనే ప్రారంభించాలని కోరారు. మరమగ్గాలు, చేనేత అభివృద్ధి కార్పొరేషన్లను పునరుద్ధరించాలని, పద్మశాలి సంక్షేమ భవన నిర్మాణం పూర్తి చేయాలని, రైతన్నల సమస్యలకు సీఎం రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలని అన్నారు. రూ.2 లక్షల రైతు రుణమాఫీ పూర్తి చేయాలన్న కేటీఆర్, రైతుబంధు బకాయిలు ఎప్పుడు చెల్లిస్తారని లేఖలో ప్రశ్నించారు.

రైతుబీమాను ఎప్పుడు పునరుద్ధరిస్తారో ప్రకటించాలని, వ్యవసాయ యాంత్రీకరణకు నిధులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మార్కెట్ యార్డులు, గోదాముల సామర్థ్యం పెంచాలన్నారు. మల్కపేట నుంచి అప్పర్ మానేరు వరకు నీరు ఎప్పుడు సరఫరా చేస్తారో చెప్పాలన్నారు. వీటితో పాటు యువతకు ఉపాధి కల్పించే పరిశ్రమలు తీసుకురావాలని కోరారు. ఆక్వా హబ్, ఫుడ్ ప్రాసెసింగ్ జోన్‌ను అభివృద్ధి సహా గత ప్రభుత్వ కాలంలో మంజూరైన సుమారు రూ.40 కోట్ల అభివృద్ధి పనులకు సంబంధించిన బకాయిలను విడుదల చేసి పనులు పూర్తి చేయాలన్నారు.

సీఈఎస్?ఎస్? రద్దుపై సీఎం సమాధానం చెప్పాలని 'ఏక్ పోలీసు' హామీని అమలు చేయాలన్నారు. సిరిసిల్ల వైద్యరంగానికి మరిన్ని నిధులు ఇవ్వాలని, సంక్షేమ పథకాలను పునరుద్ధరించాలని కోరారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ ప్రశ్నలన్నింటికీ సిరిసిల్ల ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

ప్రజలకు ప్రేమ తగ్గలేదు

బీఆర్ఎస్?కు అధికారం మాత్రమే పోయిందని పార్టీ పట్ల ప్రజలకు ఉన్న ప్రేమ ఇంకా తగ్గలేదని కేటీఆర్ తెలిపారు. కాంగ్రెస్ పాలనలో అన్నివర్గాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు. శంషాబాద్?లో నిర్వహించిన పార్టీ కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. మూడు సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో హైదరాబాద్?లో ఒక్క ఇటుక కూడా వేయలేదని ఆరోపించారు. శాంతిభద్రతలు సైతం సరిగా లేవని, పోలీసులు కూడా కాంగ్రెస్ నేతల మాటలే వింటున్నారని విమర్శించారు. పారిశ్రామికవేత్తలు చాలా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రెండు సంవత్సరాల్లో మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

# ప్రచారాల పేరుతో రూ.కోట్లు వ్యయం

- ⏭ కార్మిక శాఖపై వెలువెత్తుతున్న ఆరోపణలు

**టిమీడియా, ఫ్టెంబర్ 27 ,అమరావతి బ్యూరో :**

కార్మికులకు మెరుగైన సేవలు అందించాల్సిన కార్మిక శాఖ, ప్రచార ఆర్భాటాలకే పెద్దపీట వేస్తోంది. కార్మికుల సంక్షేమాన్ని పక్కనపెట్టి ప్రకటనల పేరుతో కోట్లాది రూపాయల నిధులను నీళ్లలా ఖర్చు చేస్తోంది. ఓ కీలక ప్రజాప్రతినిధి బంధువు కనుసన్నల్లోనే ఆయన నిర్ణయించిన వారికే ప్రకటనలు దక్కేలా పక్కా ప్రణాళికతో నిధులు కేటాయిస్తున్నారన్న ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ప్రకటనల సంస్థలు సూచించిన మేరకే నిధులు మంజూరు చేస్తున్నట్లు విమర్శలొస్తున్నాయి.ఇప్పటికే భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ మండలి నిధుల నుంచి రూ.20 కోట్లను ప్రచారం పేరుతో కార్మిక శాఖ ఖర్చు చేసింది. తాజాగా ఈఎస్ఐ నిధుల నుంచి మరో రూ.11.50 కోట్లతో ప్రకటనలు ఇచ్చేందుకు ఇటీవల ఉత్తర్వులిచ్చింది. తొలుత నిర్ణయించుకున్న వారికే ప్రకటనలు దక్కేలా ఓ ప్రణాళిక రూపొందించి ఆ మేరకు ప్రకటనలకు నిధుల కేటాయింపు చేసినట్లు ప్రచారం సాగుతోంది.ఈ మేరకు ఈఎస్ఐ పథకం ద్వారా లభించే సేవలు, ప్రయోజనాలపై కార్మికులు, యాజమాన్యాల్లో సమగ్ర అవగాహన కల్పించేందుకంటూ ప్రకటనలకు తెర తీసింది.




2026–2027 ఆర్థిక ఏడాదికి సంబంధించి రూ.11.50 కోట్లతో ప్రచారం చేసేందుకు కార్మిక శాఖ అనుమతి తెలిపింది. రెండు నెలల పాటు ఈ ప్రచారం నిర్వహించినందుకు ఈ నిధులు ఖర్చు చేయనున్నారు. రాష్ట్రంలో 28 జిల్లాలు ఉండగా 26 జిల్లాల్లోనే ప్రచారం చేయాలనే నిబంధన విధించారు.

కేంద్రం ఇచ్చే వైద్య నిధులతో ప్రచారం : కేంద్ర ప్రభుత్వం ఈఎస్ఐ ఉద్యోగుల వైద్య ఖర్చుల కోసం ఇచ్చే నిధుల నుంచి ఏకంగా రూ.10.06 కోట్లను ఈ ప్రచారానికి మళ్లించారు. దీనికి అదనంగా రాష్ట్ర కార్మిక సంక్షేమ నిధుల నుంచి రూ.1.43 కోట్లను వెచ్చించనున్నారు. నిబంధనల ప్రకారం కేంద్ర ఈఎస్ఐ కార్పొరేషన్ కార్మికుల వైద్య సేవలకు ఇచ్చే నిధులకు రాష్ట్ర ప్రభుత్వం ఒక్క శాతం మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వాల్సి ఉంటుంది. ఈ ఒక్క శాతం బడ్జెట్‌ను ఏపీ సర్కార్ నుంచి కార్మిక సంక్షేమ నిధులను వినియోగించాలని నిర్ణయం తీసుకున్నారు.

# ఏఐ ట్రైనింగ్ నిలిపివేత

- ⏭ 3నెలల్లోనే ఇది రెండోసారి!

**టిమీడియా, ఫ్టెంబర్ 27 , ఢిల్లీ బ్యూరో :**

కృత్రిమ మేధ టెక్నాలజీలో జరిగిన అనూహ్య పరిణామాల నేపథ్యంలో ప్రముఖ టెక్ దిగ్గజం 'ఓపెన్‌ఏఐ' సంచలన నిర్ణయం తీసుకుంది. తమ సరికొత్త ఏఐ మోడళ్ల శిక్షణను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. భద్రతా లోపాలను పూర్తిగా సరిదిద్ది, వ్యవస్థలను పటిష్టం చేసేవరకు తమ అత్యుత్తమ మోడళ్ల శిక్షణను ప్రారంభించేది లేదని స్పష్టం చేసింది. అమెరికా ప్రభుత్వానికి చెందిన విద్యా శాఖ, సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ కమిషన్ వెబ్‌సైట్లలో ఏఐ ఏజెంట్లు అదుపుతప్పి వ్యవహరించడమే ఇందుకు కారణమని తెలిపింది. ఆయా వెబ్‌సైట్లలో ఏజెంట్లు తమకిచ్చిన ఆదేశాలను ధిక్కరించి, స్వయంగా సమాచారాన్ని సేకరించి ఇంటర్నెట్‌లో ఇతర ప్రాంతాల్లో బహిర్గతం చేయడం కలకలం రేపింది.

ప్రజలకు అందుబాటులో ఉండే సమాచారాన్నే మాత్రమే యాక్సెస్

అయితే, ప్రభుత్వానికి చెందిన ఎలాంటి రహస్య సమాచారం బయటకు పొక్కలేదని అధికారులు వివరణ ఇచ్చారు. అమెరికా ప్రభుత్వ వెబ్‌సైట్లలోకి తమ ఏఐ ఏజెంట్లు చొరబడినప్పటికీ వాటికి సంబంధించిన విలువైన సమాచారాన్ని, ప్రజలకు అందుబాటులో లేని సమాచారాన్నిగానీ అవి సేకరించలేదని ఓపెన్ ఏఐ స్పష్టం చేసింది. ప్రజలకు అందుబాటులో ఉండే సమాచారాన్నే మాత్రమే యాక్సెస్ చేసినట్లు తెలిపింది. భద్రతా ఉల్లంఘనలకు సంబంధించిన చర్యలను తాము నిరంతరం పరిశీలిస్తున్నామంది. సెప్టెంబర్ 20న ఒక సెర్చ్ ఆధారిత శిక్షణలో ఈ ఘటన జరిగింది. ఏఐ ఏజెంట్‌కు లైవ్ ఇంటర్నెట్ సదుపాయం లేకుండా కేవలం ఆఫ్‌లైన్‌లో నిల్వచేసిన డేటాను మాత్రమే ఉపయోగించేలా అధికారులు నియంత్రణ విధించారు. అయితే తనకు ఇచ్చిన టాస్క్‌కు సంబంధించిన సమాచారం ఆఫ్‌లైన్‌లో దొరక్కపోవడంతో ఆ ఏజెంట్ ఇతర మార్గాలను అన్వేషించింది. ఏకంగా డీఎన్ఎస్ నెట్‌వర్క్ ద్వారా పబ్లిక్ ఇంటర్నెట్‌ను చేరుకోవచ్చని పసిగట్టి, థర్డ్–పార్టీ చాట్‌బాట్‌కు ప్రశ్నలు పంపింది. ముందుగా నెట్‌వర్క్ పనిచేస్తుందో లేదో పరీక్షించడానికి 'ఫ్రాన్స్ రాజధాని ఏది?' అని అడిగి సమాధానం రాబట్టింది. ఆ తర్వాత మరో 18 ప్రశ్నలను పంపి ఆంక్షలను తెలివిగా బోల్తా కొట్టించింది. ఏఐ ఏజెంట్ ఇలా పరిమితులు దాటి స్వతహాగా ప్రవర్తించడాన్ని ఓపెన్–ూ× తీవ్రంగా పరిగణిస్తోంది. హెచ్చరికలు వచ్చిన రెండున్నర గంటల తర్వాత నిపుణులు మాన్యువల్‌గా నిలిపివేశారు. భవిష్యత్తులో ఈ తరహా ఘటనలు పునరావృతం కాకుండా డీఎన్ఎస్ అభ్యర్థనలను కట్టడి చేస్తూ రెండంచెల భద్రతా నియంత్రణలను ఏర్పాటు చేశారు.

3నెలల వ్యవధిలోనే శిక్షణను నిలిపివేయడం ఇది రెండోసారి

గతంలో జరిగిన 'హగ్గింగ్ ఫేస్' ఘటనతో పోలిస్తే తీవ్రత తక్కువే అయినప్పటికీ భద్రతాపరంగా ఇది తమకు ఒక ముఖ్యమైన హెచ్చరిక అని ఓపెన్–ూ× పేర్కొంది. ఆంక్షలను ఉల్లంఘించిన ఆ నిర్దిష్ట ూ.×. మోడల్ శిక్షణను ఇకపై కొనసాగించబోమని తేల్చిచెప్పింది. భవిష్యత్తులో ఏజెంట్లు నియంత్రణ తప్పకుండా పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకున్న తర్వాతే మోడళ్ల శిక్షణను తిరిగి ప్రారంభిస్తామని స్పష్టం చేసింది. కేవలం 3నెలల వ్యవధిలోనే శిక్షణను నిలిపివేయడం ఇది రెండోసారి. ఇదిలా ఉండగా ఏఐ టెక్నాలజీపై సర్వత్రా ఆందోళనలు వ్యక్తమవుతున్నప్పటికీ, అమెరికా వెనక్కి తగ్గే ప్రసక్తే




లేదని అధ్యక్షుడు ట్రంప్ అన్నారు. సాంకేతిక రంగంలో చైనాపై పైచేయి సాధించేందుకు ఏఐ అభివృద్ధిని ఏమాత్రం ఆపేది లేదన్నారు.

ఏఐపై ఆందోళనల నేపథ్యంలో

మానవ నియంత్రణ నుంచి ఏఐ వ్యవస్థలు తప్పించుకుని, బాహ్య వెబ్‌సైట్‌లను హ్యాక్ చేయడంపై ఇటీవల కాలంలో ప్రపంచవ్యాప్తంగా ఆందోళనలు పెరిగాయి. అదే సమయంలో ఏఐ అభివృద్ధిని నెమ్మదింపజేయాలని టెక్ పరిశ్రమలు పిలుపునిస్తున్నాయి. ఈ సమయంలో అమెరికా ప్రభుత్వ వెబ్‌సైట్లలోకి ఓపెన్‌ఏకి చెందిన ఏఐ ఏజెంట్లు చొరబడడం గమనార్హం. కాగా, ఏఐ వేగాన్ని తగ్గించాలని పిలుపునిచ్చిన టెక్ కంపెనీల్లో ఓపెన్‌ఏఐ కూడా ఉంది

# క్షేత్రస్థాయిలో పర్యటించిన ప్రాజెక్ట్ అధికారి

● సహాయం అందించేందుకు సిద్ధంగా ఉండాలి.

**టీ మీడియా,సెప్టెంబర్27,చింతూరు:** చింతూరు డివిజన్‌లో గోదావరి, శబరి నదుల వరద పరిస్థితులను ప్రాజెక్ట్ అధికారి, ఐటీడీఏ చింతూరు శ్రీ శుభం నోఖ్వాల్, ఐఏఎస్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కూనవరం వంతెన వద్ద గోదావరి--శబరి నదుల సంగమ ప్రాంతంలో వరద ప్రవాహ పరిస్థితిని పరిశీలించి, సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.ప్రస్తుతం భద్రాచలం వద్ద గోదావరి నది మొదటి ప్రమాద హెచ్చరిక స్థాయి 43 అడుగులకు చేరుకునే అవకాశం ఉన్న నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రాజెక్ట్ అధికారి సూచించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.వరద ప్రభావిత ప్రజలకు అవసరమైన సహాయక చర్యలను వేగవంతం చేయాలని, కూనవరం మండల స్థాయి బృందాలు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండి ప్రజలకు అవసరమైన సహాయాన్ని తక్షణమే అందించాలని ప్రాజెక్ట్ అధికారి ఆదేశించారు. గ్రామస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా సిబ్బందిని అప్రమత్తం చేసి, అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.అనంతరం ప్రాజెక్ట్ అధికారి కన్నాయిగూడెం నుంచి చింతరేగుపల్లి బ్లాక్ పాయింట్ వరకు పర్యటించి, బ్లాక్ పాయింట్ వద్ద దేశీ పడవల లభ్యతను పరిశీలించారు. వరద పరిస్థితుల్లో రవాణాకు ఇబ్బందులు ఏర్పడే ప్రాంతాల్లో ప్రజలను సురక్షితంగా తరలించేందుకు అవసరమైన పడవలు, ఇతర సహాయక వనరులు సిద్ధంగా ఉంచాలని సంబంధిత అధికారులకు సూచించారు.వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలకు అవసరమైన నిత్యావసర సరుకులు



అందించేందుకు చర్యలు చేపట్టామని ప్రాజెక్ట్ అధికారి తెలిపారు. కంది పప్పు, పామాయిల్, బంగాళాదుంపలు, ఉల్లిపాయలు తదితర నిత్యావసర సరుకులను ఒకటి లేదా రెండు రోజుల్లో వరద ప్రభావిత ప్రజలకు అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.వరద పరిస్థితుల నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండి పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని ప్రాజెక్ట్ అధికారి ఆదేశించారు. ప్రజలు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కొన్నా వెంటనే గ్రామస్థాయి లేదా మండలస్థాయి అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో సంబంధిత కంట్రోల్ రూమ్‌లను సంప్రదించాలని ప్రజలకు సూచించారు.

వరద పరిస్థితులకు సంబంధించిన సహాయం కోసం కంట్రోల్ రూమ్ నంబర్లు

డివిజనల్ కంట్రోల్ రూమ్ :9490026397, 8121729228 కూనవరం మండలం:9652814712వీఆర్ పురం మండలం:8008100892చింతూరు మండలం:9492527695ఎటపాక మండలం:8332085268, 9247249818ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అవసరం లేకుండా వరద నీటిలోకి వెళ్లరాదని, అధికారుల సూచనలు పాటించాలని అధికారులు సూచించారు. వరద ప్రభావిత ప్రజలకు అవసరమైన సహాయాన్ని అందించేందుకు జిల్లా, డివిజన్, మండల మరియు గ్రామస్థాయి యంత్రాంగం సమన్వయంతో పనిచేస్తోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎటపాక యూనిట్--1 ఎస్‌డీసీ జి. బాలకృష్ణ, కూనవరం యూనిట్--2 ఎస్‌డీసీ వెంకటేశ్వర్లు, వీఆర్ పురం యూనిట్--2 ఎస్‌డీసీ అంజనేయులు, వీఆర్ పురం తహసీల్దార్ సరస్వతి, ఎటపాక సీఐ కృష్ణ, వీఆర్ పురం ఎస్ఐ షేక్, కూనవరం ఎస్ఐ రామకృష్ణతో పాటు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# భర్తను చంపి పెట్టెలో కుక్కిన భార్య




● సహకరించిన కుమారులు

**టిమీడియా, ప్టెంబర్ 27 ,అమ్రాబాద్ :** తండ్రి వ్యవసాయం, ఇద్దరు కుమారులకు చెరో సెల్‌ఫోన్ రిపేర్ దుకాణాలు, తల్లి గార్మెంట్? వేర్. ఇంట్లో ఏ ఒక్కరూ ఖాళీగా ఉండరు. అందరూ రెండు చేతులా కష్టపడి సంపాదించేవాళ్లే. ఉన్నంతలో ఊర్లో గౌరవంగా బతుకుతున్న కుటుంబమే. భార్యాభర్తల మధ్య చిన్నచిన్న మనస్పర్థలు ఉన్నా అన్యోన్యంగానే ఉండేవారు. అయితే ఉన్నట్టుండి ఆ ఇంటి పెద్ద కనిపించకుండా పోయాడు. ఏమయ్యాడని పోలీసులు వెతుకుతుండగానే ఇద్దరు కొడుకులను తీసుకొని తల్లి ఊరు నుంచి పరారైంది. అందరితో ఎంతో కలివిడిగా ఉండే కుటుంబం ఒక్కసారిగా మాయమవ్వడం చర్చనీయాంశమైంది.పోలీసులు తెలపిన వివరాల ప్రకారం నాగర్‌కర్నూలు జిల్లా అమ్రాబాద్‌కు చెందిన బుర్హానోద్దీన్, సఫియా దంపతులకు ఇద్దరు కుమారులున్నారు. బుర్హానోద్దీన్ వ్యవసాయం చేయడంతోపాటు సెల్‌ఫోన్‌లు రిపేర్ చేస్తూ కుటుంబాన్ని పోషించేవాడు. ఇద్దరు కుమారులు సైతం తండ్రిబాటలోనే సెల్‌ఫోన్ రిపేర్ నేర్చుకుని చెరో దుకాణం పెట్టుకున్నారు. చన్నీళ్లకు వేడినీళ్లలా భార్య కూడా వస్త్ర దుకాణం పెట్టుకుని కుటుంబానికి ఆసరాగా ఉంటోంది. ఇంట్లో అందరూ సంపాదించేవాళ్లు కావడంతో ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు లేకుండా కాపురం సజావుగా సాగిపోతుంది.బుర్హానోద్దీన్‌కు మరో మహిళతో వివాహేతర సంబంధం ఉండటంతో భార్యాభర్తల మధ్య తరుచూ గొడవలు జరిగేవి. ఈ విషయంపై పెద్దలు పంచాయితీలు చేసినా బుర్హానోద్దీన్‌లో మార్పు రాకపోగా భార్యను కొడుతుండేవాడు. ఎదిగిన పిల్లల ఎదుటే తల్లిపై చేయిచేసుకోవడంతో కుమారులు సైతం చాలాసార్లు తండ్రిని వారించారు. అయినప్పటికీ అతను మాట వినకపోగా ఇష్టం వచ్చినట్లు చేసుకుంటానంటూ కుమారులను కూడా తిట్టేవాడు. ఊరిలో పరువుతీస్తుండటంతో పాటు ప్రతిరోజూ కొట్టడంతో భార్య సఫియా తట్టుకోలేకపోయింది. కుమారులతో కలిసి భర్తను అంతమొందించాలని పథకం వేసింది. వాసన రాకుండా అత్తరు చల్లారు బుర్హానోద్దీన్‌ను హత్య చేసిన భార్యా కుమారులు మృతదేహాన్ని ఇంటి వద్దే పూడ్చి పెట్టాలని అనుకున్నారు. అది సాధ్యం కాకపోవడంతో శవాన్ని సంచిలో కుక్కి, పెట్టెలో పెట్టారు. వాసన రాకుండా దానిపై అత్తరు చల్లి ఇంట్లోనే మంచంకింద దాచిపెట్టారు. తాము చేసిన నేరం ఎలాగైనా బయటపడిపోతుందని భయపడిన నిందితులు ఊరిలో తమకు డబ్బులు ఇవ్వాల్సిన వాళ్లందరి వద్ద వసూలు చేసుకుని పారిపోయారు. ముందుగా హైదరాబాద్ వెళ్లి అటు నుంచి చెన్నై, కేరళలో తిరిగి వచ్చారు. బుర్హాన్ మృతి చెందడం, భార్య పారిపోవడంతో పోలీసులు ఆమె కాల్‌డేటా ఆధారంగా గాలింపు ముమ్మరం చేశారు. అమ్రాబాద్ వస్తున్నట్లు తెలుసుకొని మన్ననూరు చెక్‌పోస్టు వద్ద అదుపులోకి తీసుకున్నారు.

# హోదా పక్కనపెట్టి.. జనంలో ఒకడిగా



● డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ద ఆత్మీయ పలకరింపు

**టిమీడియా, ప్టెంబర్ 27 , ముదిగొండ:** నిత్యం సమీక్షలు, అధికారిక కార్యక్రమాలతో బిజీగా ఉండే ప్రజాప్రతినిధులు.. ఒక్కసారిగా ప్రోటోకాల్ పక్కనపెట్టి జనాల్లోకి వస్తే ఆ ఆత్మీయతే వేరు. తాజాగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కూడా అచ్చం ఇలాగే సామాన్యుడిలా మారిపోయారు. తన నియోజకవర్గ పర్యటనలో అధికార హోదాను పక్కనపెట్టి ప్రజల్లో ఒకడిగా కలిసిపోయారు. స్థానికులతో కలిసి ముచ్చటిస్తూ, వారితో పాటే టీ తాగుతూ కష్టసుఖాలను ఆత్మీయంగా అడిగి తెలుసుకున్నారు.అధికారానికి, ఆత్మీయతకు మధ్య తేడా ఏంటో చూపించారు తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క. తాజాగా తన మధిర నియోజకవర్గ పర్యటనలో భాగంగా ముదిగొండ మండల కేంద్రానికి చేరుకున్న ఆయన, మార్గమధ్యలో 'నీల్ కమల్ టీ స్టాల్ వద్ద తన కాన్వాయ్‌ను ఆపి అందరినీ ఆశ్చర్యపరిచారు.అధికారానికి, ఆత్మీయతకు మధ్య తేడా ఏంటో చూపించారు తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, తాజాగా తన మధిర నియోజకవర్గ పర్యటనలో భాగంగా ముదిగొండ మండల కేంద్రానికి చేరుకున్న ఆయన, మార్గమధ్యలో 'నీల్ కమల్ టీ స్టాల్ వద్ద తన కాన్వాయ్‌ను ఆపి అందరినీ ఆశ్చర్యపరిచారు.అధికార హోదాను పక్కనపెట్టి ప్రజల్లో ఒకడిగా కలిసిపోయిన భట్టి విక్రమార్క, సామాన్యుడిలా స్టాల్ ముందున్న బల్లపై కూర్చున్నారు. చాయ్ తాగుతూ స్థానికులతో ముచ్చటించారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రే నేరుగా తమ ముందుకు వచ్చి టీ తాగడం చూసి అక్కడి ప్రజలు ఆశ్చర్యపోయారు.అధికార హోదాను పక్కనపెట్టి ప్రజల్లో ఒకడిగా కలిసిపోయిన భట్టి విక్రమార్క, సామాన్యుడిలా స్టాల్ ముందున్న బల్లపై కూర్చున్నారు. చాయ్ తాగుతూ స్థానికులతో ముచ్చటించారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రే నేరుగా తమ ముందుకు వచ్చి టీ తాగడం చూసి అక్కడి ప్రజలు ఆశ్చర్యపోయారు.ఖమ్మం జిల్లా ముదిగొండ పర్యటనలో భాగంగా డిప్యూటీ సీఎం పలు అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రహదారి నిర్మాణ పనులతో పాటు, ప్రభుత్వ ఆసుపత్రి భవన నిర్మాణ పనులను పరిశీలించి, నాణ్యతా ప్రమాణాలతో త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు .ఖమ్మం జిల్లా ముదిగొండ పర్యటనలో భాగంగా డిప్యూటీ సీఎం పలు అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రహదారి నిర్మాణ పనులతో పాటు, ప్రభుత్వ ఆసుపత్రి భవన నిర్మాణ



పనులను పరిశీలించి, నాణ్యతా ప్రమాణాలతో త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.పనుల పరిశీలన అనంతరం ఆయన నేరుగా స్థానిక కూరగాయల మార్కెట్‌కు వెళ్లారు. మార్కెట్‌లో కలియదిరుగుతూ కూరగాయల ధరలు ఎలా ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. అలాగే, ప్రభుత్వ పథకాలు ప్రజలందరికీ సరిగ్గా అందుతున్నాయా లేదా అని స్వయంగా వారిని అడిగి తెలుసుకున్నారు.పనుల పరిశీలన అనంతరం ఆయన నేరుగా స్థానిక కూరగాయల మార్కెట్‌కు వెళ్లారు. మార్కెట్‌లో కలియదిరుగుతూ కూరగాయల ధరలు ఎలా ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. అలాగే, ప్రభుత్వ పథకాలు ప్రజలందరికీ సరిగ్గా అందుతున్నాయా లేదా అని స్వయంగా వారిని అడిగి తెలుసుకున్నారు.మార్కెట్‌లోని ప్రజలు, వ్యాపారులతో మాట్లాడిన సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రభుత్వ లక్ష్యాన్ని వివరించారు. పేద ప్రజల కోసం ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తోందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు కచ్చితంగా అందుతాయని ఆయన భరోసా ఇచ్చారు. రాష్ట్రానికి ఉపముఖ్యమంత్రై సమాన్యుడిలా తమ దగ్గర కూర్చొని టీ తాగడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.మార్కెట్‌లోని ప్రజలు, వ్యాపారులతో మాట్లాడిన సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రభుత్వ లక్ష్యాన్ని వివరించారు. పేద ప్రజల కోసం ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తోందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు కచ్చితంగా అందుతాయని ఆయన భరోసా ఇచ్చారు. రాష్ట్రానికి ఉపముఖ్యమంత్రై సమాన్యుడిలా తమ దగ్గర కూర్చొని టీ తాగడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు

# కొత్త 2బీ బార్లకు దరఖాస్తుల ఆహ్వానం



● ఈనెల 28 నుంచి స్వీకరణ

**టిమీడియా, ప్టెంబర్ 27 హైదరాబాద్ బ్యూరో:** క్యూర్ ఏర్పాటు, కొత్త మున్సిపాలిటీల ఏర్పాటు, మున్సిపాలిటీల్లో గ్రామాల విలీనం తదితర కారణాలతో పెరిగిన జనాభాకు అనుగుణంగా కొత్త 2బీ బార్ల ఏర్పాటుకు ప్రభుత్వం అనుమతించింది. క్యూర్ పరిధిలోని గ్రేటర్ హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి ప్రాంతాల్లోని 14 బార్లకు సంబంధించి అబ్కారీ భవన్‌లోని కమిషనర్ కార్యాలయంతో పాటు సంబంధిత డిప్యూటీ కమిషనర్ కార్యాలయాల్లో దరఖాస్తులు సమర్పించవచ్చు.మిగిలిన జిల్లాల్లోని మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీల పరిధిలోని బార్లకు సంబంధించిన దరఖాస్తులను ఆయా ఉమ్మడి జిల్లాల డిప్యూటీ కమిషనర్ కార్యాలయాలు, కమిషనర్ కార్యాలయం, డీపీఈఓ కార్యాలయాల్లో సమర్పించాల్సి ఉంటుంది. దరఖాస్తులను ప్రభుత్వ పని దినాల్లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు మాత్రమే స్వీకరిస్తారు.సైబరాబాద్ డిప్యూటీ కమిషనర్ పరిధిలోని అలియాబాద్‌లో ఒకటి, మూడుచింతలపల్లి, ఎల్లంపేట మున్సిపాలిటీల్లో రెండేసి 2బీ బార్లకు దరఖాస్తులు స్వీకరిస్తారు. ఇందుకోసం సైబరాబాద్ డిప్యూటీ కమిషనర్ కార్యాలయంతో పాటు కుత్బుల్లాపూర్ డీపీఈఓ కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించవచ్చు.రంగారెడ్డి డిప్యూటీ కమిషనర్ పరిధిలోని ఫ్యూచర్ సిటీ, చేవెళ్ల మున్సిపాలిటీలో ఒకటి, మొయినాబాద్ మున్సిపాలిటీలో రెండు 2బీ బార్లకు దరఖాస్తులను ఆహ్వానించారు. వికారాబాద్ జిల్లాలో కొడంగల్, పరిగి మున్సిపాలిటీల్లో, సంగారెడ్డి జిల్లాలో గడ్డిపోతారం, కోహిర్ మున్సిపాలిటీల్లో ఒక్కొక్కటి, గుమ్మడాల మున్సిపాలిటీలో రెండు 2బీ బార్లకు దరఖాస్తులు స్వీకరించనున్నారు.అదిలాబాద్ జిల్లాలో ఆసిఫాబాద్, ఖమ్మం జిల్లాలో అశ్వారావుపేట, కల్లూరు, మహబూబ్‌నగర్ జిల్లాలో మక్తల్, మహబూబ్‌నగర్, దేవరకద్ర, నిజామాబాద్ జిల్లాలో బోధన్, కామారెడ్డి జిల్లాలో బీబీపేట, వరంగల్ జిల్లాలో నర్సంపేట, జనగామ జిల్లాలో స్టేషన్‌ఘన్‌పూర్, మహబూబాబాద్ జిల్లాలో కే సముద్రం, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని ములుగు మున్సిపాలిటీల్లో కొత్త 2బీ బార్లకు దరఖాస్తులు చేసుకునే అవకాశం కల్పించారు.క్యూర్ పరిధిలోని 2బీ బార్లకు సంవత్సరానికి రూ.44 లక్షలు ఎక్సైజ్ ఫీజుగా చెల్లించాలి. నిజామాబాద్ జిల్లా బోధన్ బార్‌కు రూ.42 లక్షలు, మిగిలిన 2బీ బార్లకు సంవత్సరానికి రూ.30 లక్షల ఎక్సైజ్ ఫీజు చెల్లించాల్సి ఉంటుందని ఎక్సైజ్ శాఖ పేర్కొంది. మరిన్ని వివరాల కోసం తెలంగాణ బేవరేజెస్ కార్పొరేషన్ అధికారిక వెబ్‌సైట్‌ను పరిశీలించాలని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారులు సూచించారు.ప్రపంచ